నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గురువారం
24 అక్టోబరు
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు



# రెడ్‌బుక్ పాలనలో ఎవరికీ రక్షణ ఉండదు!

- ఈ దారుణాలకు చంద్రబాబుదే బాధ్యత
- ఏపీలో లా అండర్ ఆర్డర్ ఎలా ఉందో సహానా ఘటనే ఉదాహరణ
- రెడ్‌బుక్ పాలనలో నిమగ్నమైన పోలీసులు
- వైసీపీ హయాంలో మహిళల రక్షణకే దిశ యాప్
- దానినీ నిలుపు చేశారు.. దిశ స్టేషన్లను ఎత్తివేశారు..
- కూటమి నాలుగు నెలల పాలనలోనే 77 మందిపై అఘాయిత్యాలు
- రాష్ట్రంలో పాలనపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ధ్వజం

3లో

## ఏదీ.. ఎక్కడ.. ఎర్రెర్రజెండా..?

- ప్రజాప్రస్థానంలో కమ్యూనిస్టులు కాడె దించేశారా?
- ఒకప్పుడు పేదలకు, బాధితులకు వారే భరోసా
- సమస్య ఎక్కడుంటే అక్కడ ఎర్రజెండా ఎగిరేది
- అన్యాయంపై అలుపెరగని పోరాటాలు జరిగేవి
- స్వేచ్ఛ, హక్కులు, వెట్టి నిర్మూలన వారి-చొరవే
- ఉపాధి హామీ పథకానికీ కమ్యూనిస్టులే మూలం
- ధనస్వామ్య రాజకీయాల్లో కామ్రేడ్ల వెనుకడుగు
- కాలంచెల్లిన సిద్ధాంతాలతో తిరోగమనం..!
- ప్రజా సమస్యలపై నిజమైన పోరాటాలు కరవు
- కమ్యూనిస్టు యోధులు మళ్లీ రావాలంటున్న మేధావులు
- సమాజంలో అన్నివర్గాల్లోనూ ఇదే భావన

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో :** ప్రజల పక్షాన నిలబడే శక్తిగా కమ్యూనిస్టులంటే సమాజంలో ఎనలేని గౌరవం. వెనుదీయని వారి పోరాటలపై సమాజంలో అపార నమ్మకం. స్వార్థం, సంకుచితత్వం, సంపదలపై వ్యామోహం, పదవుల కలహాలు, కులమత రాజకీయాలకు దూరంగా దేశంకోసం, ప్రజల శ్రేయస్సుకోసం ఉన్నత ఆశయాలే ఆయుధాలుగా కమ్యూనిస్టుల ప్రస్థానం ప్రత్యేకమైనది. గ్రామస్థాయిలో వారు రగిల్చిన అరుణారుణ చైతన్య స్ఫూర్తి కిరణాలు అభ్యుదయ సమాజానికి బాటలు వేశాయి. దేశంలో చాలా పార్టీలు

మిగతా 3లో..



మట్టిని, మనిషిని, చెమటను, చెట్టును ప్రేమించే సహజ లక్షణం కమ్యూనిస్టు సిద్ధాంతాలది.. స్వేచ్ఛను, మార్పును, క్రాంతిని ఆకాంక్షించే భావజాలం వారిది.. పోరాటాలకు ప్రతిరూపం.. కార్మిక, కర్షక, అణగారిన వర్గాల గొంతుక.. ఎర్రజెండా వర్గరహిత స్వర్గం, మానవతకు నిలయం అన్నది కామ్రేడ్ల బలమైన నినాదం.. ఇదంతా ఇప్పుడు గత చరిత్ర.. మాది దీర్ఘకాలిక పోరాటం.. భవిష్యత్‌లో బలపడతాం అని ఆత్మవిశ్వాసం వ్యక్తంచేసిన కమ్యూనిస్టు పార్టీలు వర్తమానంలో ఉనికిపాట్లు పడుతున్నాయి.. ఊహాతీతమైన వేగంతో మార్పు చెందుతున్న సమాజంతో పరుగులు తీయలేక సొమ్మసిల్లాయి.. భవిష్యత్ కోసం కాలగర్భంలోని వందేళ్ల నాటి పునాదుల్ని వెతుక్కుంటున్నాయి..

## శ్రీచైతన్యలో మరణ ఘోష..

### 8వ తరగతి విద్యార్థిని బలవన్మరణం






**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో:** కార్పొరేట్ విద్యాసంస్థ శ్రీ చైతన్య లో మరోసారి మరణ ఘోష వినిపించింది. గతంలో పలువురు విద్యార్థులు యాజమాన్య వేధింపులకు బలయ్యారు. తాజాగా రెడ్డిపాలెం శ్రీ చైతన్య టెక్నో క్యాంపస్ లో ఎనిమిదవ తరగతి చదువుతున్న చిలకలూరిపేటకు చెందిన కరణం పద్మసుధ ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకుంది. అయితే స్కూలులోనే మంగళవారం అర్ధరాత్రి ఉరి వేసుకుని చనిపోయినట్లు యాజమాన్యం చెబుతున్నారు. సమాచారాన్ని చిలకలూరిపేట లోని తల్లిదండ్రులకు తెలియజేయడంతో హుటాహుటిన యువతి తల్లిదండ్రులు, బంధువులు శ్రీ చైతన్య క్యాంపస్ వద్దకు చేరుకున్నారు. విగత జీవిగా మారిన కుమార్తెను చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. పద్మసుధ మృతికి స్పష్టమైన కారణాలను యాజమాన్యం తెలియజేయకుండా డొంక తిరుగుడు వ్యవహారం నడుపుతోంది. కుటుంబ సభ్యులు అడిగే

మిగతా 3లో..

# రోటరీక్లబ్ సేవలు మరింత విస్తృతపరుస్తాం



**జాయింట్ సెక్రటరీ హామీ:**

**తెనాలి టౌన్ న్యూస్:** రోటరీక్లబ్ సేవలను, మరింతగా విస్తృతపరచి, ప్రతి గ్రామంలో, తమ వంతు సహాయం అందించుటలో, ప్రముఖ పాత్ర వహించిన రోటరీక్లబ్ తెనాలి వైకుంఠపురం జాయింట్ సెక్రటరీ కాకుమాను ఉపేంద్ర, జన్మదినం సందర్భముగా, మిత్రబృందం, రోటరీక్లబ్ అధ్యక్షులు ఈదర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రోటరీక్లబ్ నిర్వహించే ప్రతి కార్యక్రమం లో ఉపేంద్ర ముందుండేవాడని, భవిష్యత్ లో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి దేవయిజనం మురళీకృష్ణ, ఇంటర్ క్లబ్ రిలేషన్ జోనల్ చైర్మన్ ఈదర వెంకట పూర్ణచంద్, పావులూరి రాంబాబు, ఆలపాటి కిరణ్, నల్లూరి వెంకటేశ్వరరావు, కాకుమాను నరేంద్ర, మహేష్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతిలో మరో ఫ్లై ఓవర్

- **ఎపి క్యాబినెట్ లో అంతర్గత చర్చ**
- **వెంకటపాలెం సీడ్ యాక్సెస్ రోడ్డు నుండి పెనుమాక, ఉండవల్లి వరకు ఫ్లై ఓవర్ కు ప్రతిపాదనలు**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** అమరావతి రాజధాని లో మరో ఫ్లై ఓవర్ నిర్మాణంకు ప్రతిపా దనలు సిద్ధం అవుతున్నాయి. బుధవారం జరిగిన ఎపి క్యాబినెట్ సమావేశంలో అంతర్గత చర్చ కొనసాగింది. వెంకటపాలెం సీడ్ యాక్సెస్ రోడ్డు వద్ద నుండి, పెనుమాక, ఉండవల్లి వరకు ఫ్లై ఓవర్ నిర్మాణంకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రభుత్వ యంత్రాంగంకు ఆదేశాలు అందాయి. పెనుమాక, ఉండవల్లి గ్రామాలలో సుమారు 36 ఎకరాల భూమి ల్యాండ్ పూలింగ్ తీసుకోవాలసి ఉంది. పెనుమాకలో 1.60 సెంట్లు భూమి తీసుకోవాల్సి ఉండగా, మిగిలనది ఉండవల్లి గ్రామా పరిధిలోనిది. ఈ కారణం వలన మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా జరుగుతున్న అభివృద్ధి పక్రియ ఆలస్యం అవుతుంది. 30 మంది రైతులతో ప్యాకేజీ అంశంపై ప్రభుత్వం జరుపుతున్న చర్చలు పలు మార్లు విఫలం అయ్యాయి. ల్యాండ్ పూలింగ్ భూములు ఇవ్వని పక్షంలో భూ సమీకరణ కు వెళ్తాలా అనే దానిపై ప్రధాన చర్చగా జరిగినట్లుగా తెలుస్తుంది. రాజధాని అమరావతిలో వేగవంతంగా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వం ,ల్యాండ్ పూలింగ్ కు రైతులు వెనకంజ వేస్తున్న నేపధ్యంలో పనులు ఆలస్యం కాకుండా ఉండేందుకు వెంకటపాలెం వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ( రింగ్) నుండి పెనుమాక, ఉండవల్లి మీదుగా ఫ్లై ఓవర్ నిర్మాణంకు సన్నాహాలు ప్రారంభంకానున్నాయి.

# నవీన్ ను కఠినంగా శిక్షించాలి



**తాడికొండ మేజర్ న్యూస్ :** తెనాలికి చెందిన సహన మృతికి కారకుడైన రాగి నవీన్ ను కఠినంగా శిక్షించాలని సిఐటియు నాయకులు ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్రావు, రైతు సంఘ నాయకులు చింతల భాస్కరరావు, కే. పూర్ణచంద్రరావు కోరారు. సహన మృతిని నిరసిస్తూ బుధవారం తాడికొండ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చట్టాలను కఠినంగా అమలు చేయకపోవడంతో యువకులు రెచ్చిపోతున్నారని అన్నారు. సహన కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో డి శామ్యూల్ , రేపూడి శ్రీనివాసరావు, సంకురు రాజు ,షేక్ సుభాని, నూతక్కి వీరయ్య, కుక్క మల్ల జగజీవన్ రావ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్ పైనుంచి కింద పడిన కారు

## ఒకరు మృతి, ఇద్దరికీ గాయాలు



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు జాతీయ రహదారి బుడంపాడు ఫ్లైఓవర్ పై బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. విజయవాడ నుంచి చిలకలూరిపేట వైపు వస్తున్న కారు అదుపు తప్పి క్రిందకు బోల్తా కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న యడ్లపాడు మండలం సొలస గ్రామానికి చెందిన కొండపోగు అంకమ్మరావు (32) మృతి చెందాడు. కారు నడుపుతున్న డ్రైవర్ షేక్ మౌలాలి, మరొక వ్యక్తి షేక్ నజీర్ తీవ్రంగా గాయపడ్డారు. వీరు ముగ్గురు సత్తుపల్లి వెళ్లి డ్రోన్ కెమెరా రిపేర్ చేయించుకుని చిలకలూరిపేట ప్రాంతానికి బయలుదేరారు. తెల్లవారుజామున సుమారు మూడు గంటల సమయంలో కారు వేగం అదుపుతప్పి రక్షణ గోడను ఢీకొంది. అదే వేగంతో సర్వీసు రోడ్డుపై బోల్తా పడింది. స్థానికులు వారిని చికిత్స కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సంఘటనపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ - ఐసీఏఆర్ - ఎన్ఏఏఆర్ఎంల మధ్య అవగాహన ఒప్పందం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ - హైదరాబాద్‌లోని ఐసీఏఆర్ - ఎన్ఏఏఆర్ఎమ్ ( నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్)ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని బుధవారం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైదరాబాద్‌లోని ఐసీఏఆర్ - ఎన్ఏఏఆర్ఎమ్ డైరక్టర్, ఏ ఐడియా ప్రెసిడెంట్ డాక్టర్ సీహెచ్. శ్రీనివాసరావుతో వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన ఫ్యాకల్టీ ట్రైనింగ్ ప్రోగ్రామ్, అకడమిక్ ట్రైనింగ్ ప్రోగ్రామ్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్, ఉమ్మడిగా పరిశోధనలు చేయడంతో పాటు డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లను సులభతరం చేయవచ్చునన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు మరియు ఇండస్ట్రీ - అకాడెమియా ఇంటరాక్షన్స్‌ను నిర్వహిస్తామన్నారు. వీటితో పాటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడం, ప్రాక్టికల్ ఇండస్ట్రీ అనుభవాన్ని అందించడంతో పాటు వృత్తిపరమైన వృద్ధిని పెంపొందిస్తామన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఐసీఏఆర్ - ఎన్ఏఏఆర్ఎమ్ డైరక్టర్, ఏ-ఐడియా ప్రెసిడెంట్



డాక్టర్ సీహెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అధ్యాపకులను, విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదనివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దామరపల్లి లో బాలల హక్కుల పై అవగాహన కార్యక్రమం



**తాడికొండ మేజర్ న్యూస్:** తాడికొండ మండలం, దామరపల్లి గ్రామంలో చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్- క్రాఫ్ ఆధ్వర్యంలో బాలల భాగస్వామ్య ప్రాముఖ్యతపై గ్రామ బాలల సంబంధిత కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ ఎంపీటీసీ సభ్యులు టి. తులసీరామ్ మాట్లాడుతూ దామరపల్లి గ్రామాన్ని బాలల స్నేహ గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. బాలలకు వారి అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి వారి ఆలోచనలను అందించడానికి మరియు నిర్ణయాత్మక ప్రక్రియలో చురుగ్గా పాల్గొనడానికి అవకాశం కల్పించాలని, బాలలకు సంబంధించిన విషయాలు తల్లిదండ్రులు శ్రద్ధగా వింటే మంచి నిర్ణయాలు జరుగుతాయి అని కోరారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏ. వి. పాండు రంగారావు మాట్లాడుతూ బాలల హక్కులు వారికి అందే విధంగా చేయటం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని, తల్లిదండ్రులు బాలల అభివృద్ధి కోసం పాటుపడాలని, నిరంతరం బాలల హక్కుల పర్యవేక్షణ చేయాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి డాక్టర్. తబితా శాంతి మాట్లాడుతూ బాలల రక్షణ ఫిర్యాదుల చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్ 1098, పోలీసు డయిల్ 100, 112, బాలలు వాడుకునే విధంగా చూడాలని, వారి విద్య విషయంలో వారు ఎలాంటి విద్య అభ్యసించాలో నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహించాలని, బడిలో నాయకత్వం బృందాలలో పాల్గొనేటట్లు చేయాలని కోరారు. ఈ సమావేశంలో క్రాఫ్ జిల్లా కో-ఆర్డినేటర్ జి. వెంకట్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సేవ నిర్వాహకులు బాలల చుట్టూ ఉండే వ్యక్తులు అందరూ బాలల మాట విని గౌరవించి నిర్ణయాలు తీసుకున్నప్పుడే మెరుగైన సమాజం అభివృద్ధి చెందుతుందని, బాలలకు భావ ప్రకటన స్వేచ్ఛ అందిస్తే మనం బాలల హక్కుల ఉల్లంఘన ఆపగలుగుతాము అని, అందరికీ మంచి బాల్యం అందించగలుగుతామని తెలిపారు. గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు వి.రంగారావు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి. మురళీధర్, సచివాలయం హెల్త్ స్టాఫ్ మాధవి, డ్వాక్రా యానిమేటర్ మరియరాణి, అంగన్వాడి వర్కర్స్ నాగమల్లేశ్వరి, కౌసల్యా దేవి, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు, డ్వాక్రా మహిళలు, క్రాఫ్ సిబ్బంది జయరాజు, బ్యూలా మరియు బాలల పంచాయతి బాలలు పాల్గొన్నారు.

# ఇంజనీర్లు పరిశోధనలు, ఆవిష్కరణలపై దృష్టిసారించాలి- డా.రామ్నాథ్ వెలమాటి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఇంజనీర్లు అన్ని రంగాలలో నిష్ణాతులు కాలవాలనీ పరిశోధనలు, ఆవిష్కరణలపై దృష్టిసారించి భారతదేశాన్ని ప్రపంచ అగ్రగామిగా తీర్చిదిద్దటంలో కీలకపాత్ర పోషించాలని గ్లోబల్ ఫోరమ్ ఫర్ సస్టైనబుల్ ట్రాన్స్ఫర్మేషన్ (జి.ఎఫ్.ఎస్.టి) వైస్ చైర్మన్ డా? రామ్నాథ్ వెలమాటి అన్నారు. వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించిన విజన్-2047 సదస్సుకు ముఖ్యవక్తగా ఆయన పాల్గొన్నారు. ఈ సదస్సులో రామ్నాథ్ వెలమాటి మాట్లడుతూ ప్రస్తుతం దేశంలో యువతకు అవకాశాలు అరుదుగా ఉన్నాయని వాటిని అధిగమించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాబోవు 25 సంవత్సరాలు దేశ అభివృద్ధిలో కీలకమని తెలిపారు. విద్యార్థులు జ్ఞానాన్ని పరిమితం చేసుకోకుండా అధునిక నైపుణ్యాలను కలిగిఉండాలని సూచించారు. యువత వ్యాపారవేత్తలుగా ఎదగటానికి విజన్ 2047లో ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. యువత దేశం గురించి, దేశ భవిష్యత్ గురించి ఆలోచించాలని అన్నారు. భవిష్యత్తు అంచనా వేయడమే విజన్ అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ వలన నేడు దేశంలోనే పర్ క్యాపిటాలో హైదరాబాద్ మొదట ఉందని అన్నారు. రాబోవు మూడు సంవత్సరాలలో భారత్ మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందన్న ఆశాభావం వ్యక్తపరిచారు. విద్యార్థులు నిత్యం నూతన అంశాలను తెలుసుకుంటూ ఉండాలనీ, కష్టపడాలని తెలిపారు. అపార జ్ఞానం తెలుగు వారి సొంతం అనీ, బహుళజాతీయ సంస్థలలో తెలుగు వారు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అనంతరం డా౹౹ రామ్ నాథ్ వెలమాటి, శాఖమూరు శ్రీనివాస్ ప్రసాద్‌ను చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, సెక్రటరీ సూర్యదేవర బదరి ప్రసాద్ సత్కరించారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**తాడేపల్లి, మేజర్ న్యూస్:** తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామానికి చెందిన కొలనుకొండ శ్రీకాంత్, అభినయల పాప అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందింది. పాప తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.46,443 మంజూరయ్యాయి. మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక నాయకులు బుధవారం కొలనుకొండ శ్రీకాంత్, అభినయల ఇంటికి వెళ్లి చెక్కును ఆందజేశారు. సీఎం సహాయ నిధికి సిఫార్సు చేసిన మంత్రి నారా లోకేష్‌కు పాప తల్లిదండ్రులు కృతజ్ఞతలు తలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నహస్తంలా ఉపయోగపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో దొప్పలపూడి జ్యోతిబస్సు, రాయపూడి కిరణ్, రెంటపల్లి రాజేష్, గాదె వినాయ్, వంగా నరేంద్ర, జి భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో రెడ్ బుక్ పాలన..

## చంద్రబాబుపై విరుచుకు పడ్డ జగన్

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో :** రాష్ట్రంలో జరుగుతున్న దారుణాలకు చంద్రబాబే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు వైఎ?స్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్. పోలీసులు రెడ్ బుక్ పాలనలో నిమగ్నమయ్యారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు . ఏపీలో లా అండ్ ఆర్డర్ ఎలా ఉందో సహానా ఘటన చూస్తే అర్థమవుతోందన్నారు. గుంటూరు జీజీహెచ్‌లో సహానా కుటుంబ సభ్యులను బుధవారం జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. అనంతరం ఆసుపత్రి వద్ద వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో దారుణ పరిస్థితులు ఉన్నాయన్నారు. దళిత చెల్లి పరిస్థితిని చూస్తే శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.. రాష్ట్రంలో లా అండ్ ఆరర్ లేదని,. శాంతి భద్రతలు దిగిజారిపోయాయని ధ్వజమెత్తారు. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్న సమయంలో అక్కచెల్లెమ్మలకు భరోసా ఉండేదని, దిశ యాప్ ద్వారా ఆపదలో ఉన్న మహిళలకు అండగా నిలిచామని చెప్పారు.

**నిందితుడు తెలుగుదేశం పార్టీనే..**

ఈ ఘటనలో నిందితుడు నవీన్ చంద్రబాబుతో కలిసి దిగిన ఫొటోలు ఉన్నాయని,. స్థానిక ఎంపీతో కూడా సన్నిహితంగా ఉన్నాడని అన్నారు.. అధికారం అండతోనే నిందితుడు బాధితురాలిపై శారీరకంగా, లైంగిక? దాడి జరిపి ఆసుపత్రిలో జాయిన్ చేసి వెళ్లిపోయాడన్నారు.. యువతిపై మృగాళ్లలా దాడి చేశాడని, యువతి దేహంపై కమిలిన గాయాలు ఉన్నాయన్నారు. ఇవన్నీ కళ్లేదుటే కనిపిస్తున్నా ప్రభుత్వం దాచిపెట్టే ప్రయత్నం చేస్తోందని జగన్ ఆరోపించారు. నిందితుడు అధికార టీడీపీకి చెందిన వ్యక్తి కాబట్టే అతడిని నిస్సిగ్గుగా కాపాడుకుంటున్నారని మండిపడ్డారు. ఈ దారుణ ఘటనపై స్థానిక మంత్రి, హెూంమంత్రి కనీసం స్పందించలేదని అంటూ తాను ఇక్కడికి వస్తున్నా అని తెలిశాకే టీడీపీ నేత ఆలపాటి ఆసుపత్రికి వచ్చారన్నారు.

**నిత్యం రాష్ట్రంలో అత్యాచార ఘటనలే ..** రాష్ట్రంలో ప్రతీచోట అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయన్నారు జగన్.. బద్వేలులో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, బాలికపై పెట్రోలు పోసి నిప్పంటించారన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఇద్దరు బాలికలపై అఘాయిత్యం చేశారన్నారు జగన్. కూల్‌డ్రింక్స్‌లో మత్తుమందు కలిపి అత్యాచారానికి పాల్పడ్డారని, నిందితులు సైతం పలాసలోని టీడీపీకి చెందిన ప్రబుద్ధులే అని ఆరోపించారు. అఘాయిత్యాలు జరిగిన చోట పంచాయితీలు



చేస్తున్నారన్నారు. పిఠాపురంలో యువతిపై టీడీపీ నేత అత్యాచారం చేశారని అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు జగన్%ఔ% పవన్ కనీసం బాలిక కుటుంబాన్ని పరామర్శించలేదన్నారు. హిందూపురంలోనూ అత్తాకోడలిపై గ్యాంప్ రేప్ జరిగినా, స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ కనీసం పరామర్శకు వెళ్లలేదన్నారు.. అనకాపల్లిలో బాలికను ప్రేమోన్మాది చంపేశాడని, వేధింపులపై అంతకుముందు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదన్నారు. టీడీపీ నాయకుల దౌర్జన్యాలను పోలీసులు అరికట్టలేకపోతున్నారన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, టీడీపీ నాయకులు ఏ తప్పు చేసినా పోలీసులు వెనుకేసుకొస్తున్నారని జగన్ ఆరోపించారు. సాక్షాత్తూ సీఎం చంద్రబాబు దగ్గరుండి ప్రోత్సహిస్తున్నారన్నారు. పోలీసులు రెడ్ బుక్ పాలనలో నిమగ్నమయ్యారన్నారు. బాబు అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల పాలనలో 77 మంది మహిళలు, పిల్లలపై అఘాయిత్యాలు జరిగాయన్నారు. ఏడుగురు హత్య, ఐదుగురు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. రెడ్‌బుక్ పాలనలో టీడీపీ నేతల తప్పులకు శిక్ష ఉండదని పేర్కొన్నారు జగన్ . గతంలో దిశ యాప్‌తో 10 నిమిషాల్లో సాయం అందేదని అంటూ దిశ యాప్ ద్వారా 31,607 మంది మహిళలను కాపాడామని అన్నారు.. వైఎస్సార్‌సీపీ హయాంలో 18 దిశ పీఎస్‌లు, 13 పోక్సో కోర్టులు ఏర్పాటు చేశామని, ప్రతీ జిల్లాలోనూ పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించామని తెలిపారు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి.

# ఏదీ.. ఎక్కడ.. ఎర్రెర్రజెండా..?

(మొదటిపేజీ తరువాయి)

రకరకాల అవినీతి ఆరోపణల్లో కూరుకు పోయాయి. అనేక విధాల అవకాశ వాదాలతో రంగులు మార్చుకున్నాయి. కానీ వందేళ్ల చరిత్రలో కమ్యూనిస్టులు సామ్యవాద భావజాలానికి, లౌకిక ప్రజాస్వామ్య విలువలకు అంకితమై వాటిని కాపాడేందుకు అహర్నిశలు పాటుపడ్డారు. సెక్యులరిజాన్ని కాపాడడంలో, వివిధ రంగాల్లో ఆధిపత్య శక్తులను నియంత్రించడంలో, ప్రజలను చైతన్యం చేయడంలో కమ్యూనిస్టుల పాత్ర గణనీయంగా ఉందన్నది వాస్తవం. ముఖ్యంగా వెట్టిచాకిరీ నిర్మూలన, భూ సంస్కరణలు కామ్రేడ్ల విజయాలకు చారిత్రక నిదర్శనాలు. ఇప్పటి పాలకుల గొప్పలన్నీ నాటి కమ్యూనిస్టు పోరాట విజయాలపై ఎగురుతున్న రంగుల జెండాలే. యూపీఏ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకానికీ కమ్యూనిస్టు ఉద్యమాలు, చొరవే కారణమన్నది జగద్విదితం. కాలచక్రం గిర్రున తిరిగింది. దశాబ్దాలు గడిచాయి.. రాజకీయాల స్వభావం మారింది.. పోరాటాల స్వరూపం మారింది. ధనస్వామ్యం, కులాల సమీకరణ లెక్కల్లో కామ్రేడ్లు వెనకబడ్డారు. ఇందుకు కారణాలు అనేకం. చీలికలు.. తిరోగమనం..1952 సార్వత్రిక ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. 1955 ఆంధ్రా ఎన్నికల్లో విజయం తథ్యమని మెజారిటీ నాయకులు భావించినప్పటికీ వారి అంచనా తల్లకిందులైంది. కాకపోతే 1957 లో కేరళ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ విజయం సాధించింది. నంబూద్రిపాద్ అధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడింది. ఎన్నికల మార్గంలో కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి రావడం అప్పటికి ప్రపంచంలోనే అరుదైన ఘటన. ఈ విజయంతో ఎన్నికల మార్గంలో అధికారంలోకి రావచ్చనే భావన కమ్యూనిస్టుల్లో బలపడింది. కాలక్రమంలో వామపక్షాలలో ఎంఎల్ పార్టీల దశ మొదలైంది. ఫోకస్ గ్రామాల నుంచి అడవులకు మళ్లింది. సీపీఐ చీలిపోయి సీపీఎం ఏర్పడానికి చాలా కాలమే పట్టింది కానీ తర్వాత సీపీఎం నుంచి సీపీఐ ఎంఎల్ శ్రేణుల వేరు కుంపట్లకు ఎక్కువ కాలమేమీ పట్టలేదు. 1952, 57 పార్లమెంట్ ఎన్నికలలో ప్రధాన ప్రతిపక్ష హూదా సంపాదించిన కమ్యూనిస్టు పార్టీ ఇవాళ పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకంటే వెనుకబడి వుండటం బాధాకరం. మార్పును స్వీకరించాల్సిందే%ఔ%భూస్వామ్య శక్తులను ఎదుర్కోవడానికి సన్నద్ధమైనట్టుగా కమ్యూనిస్టులు పెట్టుబడిదారి వ్యవస్థను ఎదుర్కోవడానికి సన్నద్ధంకాలేక పోయారు. కాలానుగుణ మార్పులను వేగంగా అందిపుచ్చుకోలేక పోవడం ఇందుకు ప్రధాన కారణం. అందులోనూ ఈ వందేళ్లలో సమాజం పల్లెల నుంచి పట్టణాలుగా, పట్టణాల నుంచి నగరాలుగా మారుతున్న దశలో కమ్యూనిస్టుల ప్రయాణం నగరాలనుంచి గ్రామాలకు గ్రామాల నుంచి అడవులకు భిన్నమైన మార్గంలో సాగింది. అదే సమయంలో అంతర్జాతీయంగానే పెట్టుబడిదారి విధానం రూపం మార్చుకుంది. వర్తమానానికి అనువుగా తీర్చిదిద్దుకుంది. అయితే, కమ్యూనిస్టు సిద్ధాంతంలో ఆ మేరకు పరివర్తన జరగలేదు. రాజకీయ విధానాల పరంగానూ పరిపక్వత లోపించింది. ప్రభుత్వాలను శాసించే స్థితి నుంచి రాజీధోరణుల వైపు అడుగులేయడం కూడా వామపక్షాలకు గొడ్డలిపెట్టయింది. పోరాట పంథాపై పట్టు సడలింది. అధికార పార్టీలతో, ప్రభుత్వాలతో మెతక వైఖరులు కామ్రేడ్ల ప్రతిష్ఠను దెబ్బతీసింది. కమ్యూనిస్టు రాజకీయాల్లోకి యువతరం మొగ్గు చూపకపోవడం, కాలంచెల్లిన సిద్ధాంతాలతో రాన్రాను వైభవం మసకబారుతూ వచ్చింది. చివరకు ఎన్నికల్లో సొంతంగా పోటీ చేయడానికి కూడా సాహసించలేని దుస్థితి ఏర్పడింది. ఒకటీ అరా సీట్లకోసం ఇతర పార్టీలతో పొత్తుకు వెంపర్లాడే దుర్గత దాపురించింది. ప్రజల పక్షాన పోరాడేవారేరీ..? సమకాలీన రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. సిద్ధాంతాలు.. విధానాల కంటే అవసరాలు, స్వప్రయోజనాలే ఆయా పార్టీలకు ప్రధానమయ్యాయి. ఎవరు ఎప్పుడు ఎవరితో కలిసివుంటారో%ఔ% ఎప్పుడు విభేదించుకుంటారో తెలీని పరిస్థితి. జాతీయ రాజకీయాల్లోనే కాదు.. తెలుగు రాష్ట్రాల్లోనూ ఇలాంటి వాతావరణమే నెలకొంది. అభివద్ధి.. సంక్షేమం.. జీవన ప్రమాణాల గురించి ఆయా ప్రభుత్వాలు.. పార్టీలు ఎవరెన్ని చెప్పినా.. కమ్యూనిస్టుల పోరాటాలకు మూలమైన ఆనాటి సమస్యలు నేటికీ ఉన్నాయి. విద్య, ఉపాధి, శాంతిభద్రతల నుంచి హక్కుల వరకూ సామాన్యులు, పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. వ్యక్తులుగా వ్యవస్థలతో పోరాడలేక వేదన చెందుతున్నారు. గతంలో ఏ చిన్న సమస్య తలెత్తినా ఎర్రజెండాలతో ఉద్యమించే కామ్రేడ్లు.. ఇప్పుడు కరువయ్యారు. ఇళ్లు కూల్చివేస్తున్నా.. నిరుద్యోగులు లాఠీ దెబ్బలు తింటున్నా వారితరపున నిజాయతీగా ముందు నిలిచేవారే లేరు. ప్రతిపక్షాలు రాజకీయాల కోసం హంగామా చేసినా, బాధితులకు పూర్తిభరోసా లభించడం లేదు. ఇలాంటి సమయాల్లో కామ్రేడ్ల అండ ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని సామాన్యులు భావిస్తున్నారు. అణగారిన వర్గాలకు కమ్యూనిస్టులతోనే సరైన న్యాయం లభిస్తుందని, వారు మాత్రమే తమకోసం నిజాయతీగా పోరాడేవారనే స్వరాలు వినిపిస్తున్నాయి. మేధావి వర్గాలు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. రాజకీయాల కోసం కాకుండా , సమస్య పరిష్కారం కోసం, బాధితులకు న్యాయం చేకూర్చేందుకు ప్రశ్నించేవారు లేకుంటే ప్రజాస్వామ్య సమాజం మనుగడ సాగించేదెలా..? అనే ఆందోళన వినిపిస్తోంది.

## చిగురు ఆశ్రమంలో అనాథ పిల్లలకు దుస్తులు పంపిణీ

**తుళ్లూరు మేజర్ న్యూస్:** మండలంలోని వెంకటపాలెం వద్ద ఉన్న చిగురు ఆశ్రమం లోని అనాథ పిల్లలకు బుధవారం దుస్తుల పంపిణి జరిగింది.బొద్దులూరి కృష్ణ చైతన్య (యు ఎస్ ఎ) ఆర్థిక సాయంతో రెడీమేడ్ దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ,ఎలాంటి ఆదరణ లేని చిన్నారులకు చిగురు ఆశ్రమం అండగా ఉండడం అభినందించదగ్గ విషయమని అన్నారు. అనాథ బిడ్డలకు దుస్తులు పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని బొద్దులూరి కృష్ణ చైతన్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిగురు ఆశ్రమం ఫాథర్ జయరాజు,స్ఫూర్తి సేవా సంస్థ కార్యదర్శి టి రవి,తుళ్లూరు మాజీ ఎంపిటిసి జొన్నకూటి ఏడుకొండలు పాల్గొన్నారు.



# శ్రీచైతన్యలో మరణ ఘోష..

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా యాజమాన్యం ముఖం చాటేస్తుంది. అయితే అక్కడ చదువుతున్న విద్యార్థులు పలువురు పలు విధాలుగా మృతికి సంబంధించి కారణాలు చెబుతున్నారు. దీంతో అనుమానించిన కుటుంబ సభ్యులు, వాళ్ల శ్రేయోభిలాషులు, మీడియాను, పోలీసు సహకారం కోరుతూ స్కూలు వద్దనే బైఠాయించారు. అయితే కుటుంబ సభ్యులను మభ్య పెట్టేందుకు యాజమాన్యం ప్రయత్నించినట్లు తెలిసింది. కూటమి పార్టీకి చెందిన కొందరు నేతలు ఈ వ్యవహారంలో తలదూర్చి రాజీ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వినవస్తున్నాయి . అయితే కుటుంబ సభ్యులు మాత్రం తమ కుమార్తె మరణం వెనుక వాస్తవాన్ని వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## శానిటేషన్ పనుల్లో అలసత్వం కూడదు: మునిసిపల్ కమీషనర్




**తెనాలి టౌన్ న్యూస్:** వార్డుల్లో శానిటేషన్ సమస్యలకు తొలి ప్రాధాన్యం ఇస్తామని,మునిసిపల్ కమీషనర్ పేర్కొన్నారు.పట్టణం లోని 3వ నందు మునిసిపల్ కమీషనర్ బండి శేషన్న వార్డును పర్యటించి వార్డులో ఉన్న సమస్యల గురించి తెలుసుకొని వాటిని పరిష్కారించేలా అధికారులకు సూచనలు ఇచ్చారు.కార్యక్రమంలో మునిసిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ గుమ్మడి ప్రసాద్, ఇతర మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూవసూళ్లువేగవంతం చెయ్యాలి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో రెవెన్యూ వసూళ్లు వేగవంతం చేయాలని, ఇటీవల చేపట్టిన సర్వేలో ఆస్తి పన్ను లేకుండా గుర్తించిన వాటికి తదుపరి సమావేశం నాటికి పన్ను విధింపు జరగాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసుల డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో అదనపు కమిషనర్ తో కలిసి డిప్యూటీ కమిషనర్, రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లతో రెవెన్యూ విభాగ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వారీగా వసూళ్ళ పై సమీక్షించి, పన్ను వసూళ్లలో పురోగతి ఉండాలని, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. తదుపరి సమావేశానికి పాత బకాయిల వసూళ్లు, సర్వేలో గుర్తించిన షుమారు 4 వేల ఆస్తులకు నూతన పన్ను విధింపులో పురోగతి ఉండాలని, వసూళ్లకు రోజువారీ లక్ష్యాన్ని నిర్దేశించాలని అదనపు కమిషనర్ ని ఆదేశించారు. వార్డ్ సచివాలయాల వారీగా కమర్షియల్, రెసిడెన్సీల వారీగా రీ చెక్ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల కార్యాలయాల బకాయిలపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, అడ్మిన్ కార్యదర్శులు రోజు పని గంటల్లో సగం సమయం పన్ను వసూళ్లు, మరో సగం సమయం నూతన అసెస్మెంట్లకు పన్ను విధింపుపై కేటాయించుకోవాలన్నారు. సచివాలయం పరిధిలో నూరు శాతం డిమాండ్ నోటీసులు అందించాలని, రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో నోటీసుల పంపిణీని క్రాస్ చెక్ చేయాలని ఆదేశించారు. పన్ను వసూళ్లలో నిర్దేశిత లక్ష్యాలు మేరకు పురోగతి లేకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఖాళీ స్థల పన్ను విధింపులో అలక్ష్యం ఉండకూడదన్నారు. నీటి పన్ను, మీటర్ చార్జీలు పెండింగ్ పై అసహనం వ్యక్తం చేసి, క్యాష్ కౌంటర్లలో నీటి పన్ను చెల్లించిన తర్వాతనే ఆస్తి పన్నుచెల్లించేలా చర్యలు తీసుకోవాలని, నీటి పన్ను బకాయి చెల్లించని వారికి ట్యాప్ కనెక్షన్ తొలగించడానికి చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సర్వీస్ లు నిర్దేశిత గడువులోగా పరిష్కారం కావాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారులు రెహమాన్, రవికిరణ్ రెడ్డి, శివన్నారాయణ, సాదిక్ భాష, సూపరిండెంట్ వెంకట రామయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డుపై మొసలి సంచారం..

- భయబ్రాంతులకు గురైన వాహనదారులు, స్థానికులు..
- సమాచారం ఇవ్వడంతో మొసలిని పట్టుకునేందుకు బోన్ ఏర్పాటు..



**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బైపాస్ రోడ్డుపై మంగళవారం రాత్రి మొసలి హల్చల్ చేసింది. లారీలకు అడ్డంగా మొసలి అటూ ఇటూ పరుగులు తీయడంతో వాహనదారులు, స్థానికులు భయబ్రాంతులకు గురయ్యారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న ఎఎస్ఐ ప్రసాద్ మొసలి సంచారాన్ని గుర్తించి, అటవీ శాఖ అధికారులను సంప్రదించారు. దీంతో స్పందించిన డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వీరేశలింగం టీం మొసలిని పట్టుకునేందుకు బోన్ ఏర్పాటు చేశారు. అయితే తరచూ చెరువు పరిసర ప్రాంతాల్లో మొసళ్ళ సంచారం ఈ ప్రాంత వాసులను భయాందోళనలకు గురి చేస్తోంది. మొసళ్ళను పట్టుకుని, వాటిని సంరక్షణ కేంద్రానికి తరలించాలని స్థానికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడిపై కేసు నమోదు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పై వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదయిందిని సిపిఎం కార్యదర్శి కే హనుమంత్ రెడ్డి తెలిపారు.అంగన్వాడీలను దూషించి, బెదిరించారనే విషయంపై కేసు నమోదు చేసినట్లు తెలిపిన ఆయన వివరాలను వెల్లడించారు. 2023 డిసెంబర్ 27న వినుకొండలో అంగన్వాడీల ఆందోళన సందర్భంగా ఘటన జరిగిందని, అదేరోజు ఫిర్యాదు చేసిన సీఐటీయూ నేత హనుమంతరెడ్డి ఫిర్యాదును పోలీసులు పట్టించుకోక పోవటంతో కోర్టుకు వెళ్లిన హనుమంతరెడ్డి, కేసు నమోదు చేయాలని జులై 31న వినుకొండ కోర్టు ఆదేశాలు జారీ చేసిందని, సెప్టంబర్ 23నే కేసు ను వినుకొండ పోలీసులు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

## నార్నెపాడులో పర్యటించిన ఆర్డీఓ రమణాకాంత్ రెడ్డి



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నార్నెపాడు గ్రామానికి చెందిన యర్రం శివారెడ్డి భూ సమస్యపై ఇటీవల పల్నాడు జిల్లా కలెక్టరేట్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. దీనిలో భాగంగా సమస్యను పరిష్కరించేందుకు ఆర్డీవో రమణాకాంత్ రెడ్డి సదరు రైతు పొలాన్ని పరిశీలించారు. మండల సర్వేయర్ , ఎన్ఎస్పి ఏఈ ,విఆర్ఓ , స్థానికుల నుంచి సమాచారం సేకరించారు. కలెక్టర్ కు నివేదిక పంపిస్తానని ఆయన వివరించారు. ఆయనతోపాటు. తహశీల్దార్ లక్ష్మీ ప్రసాద్, సర్వే సుధాకర్ , ఎన్ఎస్పి ఏఈ జగదీష్ , విఆర్ఓ హరిబాబు తదితర సిబ్బంది ఉన్నారు.

## వ్యాధుల నిర్మూలనకు ఫాగింగ్



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** ముప్పాళ్ల మండల పరిధిలోని బొల్లవరం గ్రామంలో మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ఫాగింగ్ చేస్తున్నామని పంచాయతీ కార్యదర్శి పి.కోటిరెడ్డి తెలిపారు. జలజీవన్ మిషన్ పథకం లో భాగంగా ఇంటింటికి త్రాగునీరు అందించడానికి పనులు చివరి దశలో ఉన్నవి,వారంలో పూర్తిగా పనులు పూర్తి చేసి త్రాగునీరు అందిస్తామని ఆయన వివరించారు.

## కొత్త డ్రైనేజీ కాలువల పనులు పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు 60 అడుగుల రోడ్డు నుండి సిబిఐటి స్కూల్ రోడ్డు వరకు పారిశుద్ధ్య మరియు కొత్త డ్రైనేజీ కాలువల పనులను పరిశీలించారు స్థానికులతో కలిసి సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ కొత్త డ్రైనేజీ కాలువల నిర్మాణానికి మరియు పట్టణంలో అన్ని కాలువలు సాఫీగా మురుగు నీరు పారే విధంగా అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు ప్రతి రోజు పారిశుధ్య పనులు తానే స్వయంగా పరిశీలస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రాంతి, దుర్గగణేష్, రహమాన్ ఉమ్మడి ప్రభుత్వ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## క్రైస్తవులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నర్సరావుపేటలోని హోర్డ్ జూనియర్ కాలేజ్ మరియు హైస్కూల్ సంబంధిచిన క్రైస్తవ ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా కాపాడినందుకు భారత జాతీయ దళిత క్రైస్తవ ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షులు అట్లూరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ డాక్టర్ చదలవాడ అరవిందబాబును ప్రజా సంఘాల నాయుకులు మహిళా నాయకులు అందరూ కలిసి బుధవారం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు పేదల పాలిటి పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజా సంకల్ప దిక్సూచి డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా క్రైస్తవుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఎంతోమంది దళారులు భూ దందా చేస్తూ క్రైస్తవ ఆస్తులను అన్యాక్రాంతం చేస్తూ క్రైస్తవ



హక్కులను కాలరాస్తూ ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. పేద క్రైస్తవుల బాధల శోధనలు దగ్గరుండి చూసిన వ్యక్తిగా నాకు అవగాహన ఉందని అందుకే చొరవ తీసుకొని ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ఆస్తులు విషయమై పల్నాడు జిల్లా కలెక్టర్తో చెప్పగా వారు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ అట్లూరి విజయకుమార్ మాట్లాడుతూ 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన క్రైస్తవ స్థలాలను కాపాడిన నర్సరావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబుకి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తునామని చెప్పారు. ఈ కార్యక్రమంలో, బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి బాధగున్నల శ్రీనివాసరావు, పీవీరావు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లూరి శివయ్య, మాల మహానాడు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల అనిలా, రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పూనూరి కృష్ణకుమారి, జన జాగృతి రాష్ట్ర మహిళా అధ్యక్షులు పిడతల రమాదేవి, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండేపోగు సునీల్ రాజ్, పల్నాడు జిల్లా దిశా అధ్యక్షురాలు షేక్ షహీన, పల్నాడు జిల్లా మహిళా మైనారిటీ అధ్యక్షురాలు షేక్ షకీల, జిల్లా నాయకురాలు పూర్ణిమ, మాల మహానాడు నాయకులు జ్యోతి, జోష్నా, సుజాత, మరికొందరు ప్రజా సంఘ నాయుకులు, హిందూ, ముస్లిం, క్రిస్టియన్, ఆస్తుల పరిరక్షణ కమిటీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)మరి కొందరుప్రజా సంఘ నాయుకులు పాల్గొన్నారు.

## సౌర రంగంలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ..

**వినుకొండ మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతీ, యువకుల కోసం నేషనల్ ఇన్స్టి ట్యూట్ ఆఫ్ సోలార్ ఎనర్జీ (ఎన్ఐఐఎస్ఈ) సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ న్యూ, రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సౌర రంగంలో 'సూర్యమిత్ర' పేరుతో ఆషా సొసైటీ నందు శిక్షణ ఇస్తున్నట్లు డైరెక్టర్ కరిముల్లా తెలిపారు.శిక్షణలో చేరిన వారికి ఉచిత భోజన వసతి కల్పిస్తున్నట్లు వివరించారు. బుధవారం వినుకొండ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ సుభాష్ చంద్రబోస్ ఆషా సొసైటీ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్ యొక్క సోలార్ ఇన్స్టాలర్ కోర్సు కు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. రెసిడెన్షియల్ విధానంలో 3 నెలలపాటు కొనసాగే ఈ కోర్సులో చేరేందుకు ఐటీఐ, డిప్లొమా, ఇంటర్ పూర్తిచేసిన వారు అర్హులని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు,ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. బ్యాచ్ కు



30 మంది చొప్పున బ్యాచ్ లను ప్రారంభిస్తున్నట్లు, ఆంధ్ర ప్రదేశ్ లోని 26 జిల్లాలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. సౌర రంగంలో అనేక ఉపాధి అవకాశాలు ఉండటంతో కేంద్రం ఈ శిక్షణనిస్తోందని, శిక్షణానంతరం ఉత్తీర్ణులైన వారికి స్కిల్ కౌన్సిల్ ఫర్ గ్రీన్ జాబ్స్ సంస్థతో సర్టిఫికెట్లు, ప్రముఖ సోలర్ పరిశ్రమలలో ఉద్యోగం ఇవ్వనున్నట్లు తెలిపారు. అదే విధంగా కరెంటు బిల్లు నేడు అందరికి బండెడు భారంగా తయారు అయిన తరుణంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా ప్రతి ఒక్కరూ కేవలం 21000/- డౌన్ పేమెంట్ తో 360 యూనిట్ల విద్యుత్ ఉచితం గా పొందవచ్చు అని, ఈ పథకం వలన గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుంది. ఇంటి పై కప్పు పై 3 కిలో వాట్స్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ పథకానికి తక్కువ వడ్డీకే బ్యాంక్ ఋణాలు లభిస్తాయి అని తెలిపారు. కార్యక్రమంలో ఆషా సొసైటీ డైరెక్టర్ కరిముల్లా, ఇంచార్జీ మదార్ వలి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.వివరాల కోసం వినుకొండ మార్కాపురం రోడ్లోని ఆషా సొసైటలో సంప్రదించాలని, మరిన్ని వివరాల కొరకు 76709 85218, 94949 93755 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## బాలికల హాస్టల్‌ను పరిశీలించిన న్యాయమూర్తి

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రఘురాం నగర్ లో ఉన్న బీసీ సంక్షేమ, బాలికల ఆశ్రమ ఆవాసాలను సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) మండల న్యాయసేవాధికార కమిటీ, చైర్మన్ సి.హెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బుదవారం బి.సి.మహిళా సంక్షేమ హాస్టళ్ల ను సందర్శించిన న్యాయమూర్తి ముందుగా అక్కడ రెండుచోట్ల ఉన్న పరిసరాలను నిశితంగా పరిశీలించారు. విద్యార్థినులను అడిగి వారికి అందుతున్న సదుపాయాలను, ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆయన స్వయంగా విద్యార్థులకు వండిన ఆహారాన్ని తిని సక్రమంగా ఉన్నావా



లేవా అని రుచి చూసారు. అన్నిటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. న్యాయమూర్తి తో పాటు



ప్యానల్ న్యాయవాది బి. ఎల్.కోటేశ్వరరావు, పారా లీగల్ వాలంటీర్ షేక్ సుబానీ లు ఉన్నారు.

# ఆకాశ రామన్న ఉత్తరాలపై విచారణ చేపట్టిన ఆర్.జె.డి కళావతి



**మాచర్ల మేజర్ న్యూస్ :** ఆకాశరామన్న పేరుతో ఊరూ పేరూ లేని ఫిర్యాదులపై ఆర్జెడి కళావతి బుధవారం విచారణ చేపట్టారు. విద్యార్థులకు నష్టాన్ని చేకూర్చేలా కళాశాల సిబ్బంది ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆర్.జె.డి పి. కళావతి హెచ్చరించారు. ప్రాక్టికల్స్ వాల్యుయేషన్ లో స్థానిక ఎస్.కే.బిఆర్ కళాశాల సిబ్బంది అవకతవకులకు పాల్పడ్డారంటూ స్టేట్ కమిషనరేట్ కు పలువురు విద్యార్థులు ఫిర్యాదు చేయడంతో ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు బుధవారం ఆర్.జె.డి కళావతి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్.కె.బి.ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు సబ్జెక్టులలో మెరుగైన ఫలితాలు సాధించినా కేవలం ప్రాక్టికల్స్ లో తమను ఉద్దేశపూర్వకంగా క్వాలిఫైడ్ కాకుండా సిబ్బంది ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థులు స్టేట్ కమిషన్ కు ఫిర్యాదు చేసినట్టు ఆమె తెలిపారు. విషయంపై విద్యార్థులను విచారించగా ఇదే కళాశాలలో గతంలో కూడా ఇలా పలుమార్లు జరిగిందని విద్యార్థులు వాపోయారన్నారు. అంతేకాకుండా కళాశాలలో మరుగుదొడ్లు అశుభ్రంగా ఉన్నాయని, పిచ్చి మొక్కలు పెరిగి విషసర్పాలు సంచరిస్తున్నట్లు ఫిర్యాదు అందిందన్నారు. అంతేకాకుండా పూర్వపు విద్యార్థుల నుండి ఫండ్ వసూల్ చేసి దుర్వినియో గానికి పాల్పడినట్టు, ప్రతి ఏడాది పరీక్షా హాల్ టికెట్ల సమయంలో కట్టవలసిన చలానా రుసుము కంటే అదనపు వసూళ్లకు కళాశాల సిబ్బంది పాల్పడు తున్నట్టు పలువురు విలేకరులు అడిగిన ప్రశ్నలపై... ఇప్పటివరకు అలాంటి ఫిర్యాదులు తమకు అందలేదని సమాధానమిచ్చారు. అందిన ఫిర్యాదులపై నివేదికను తయారుచేసి రాష్ట్ర కమిషన్ కు పంపనున్నట్లు ఆమె తెలిపారు.

# ఈశ్వర్ కళాశాల విద్యార్థులు పారిశ్రామిక సందర్శన




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** స్థానిక కేసానుపల్లిలోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫైనల్ బి.టెక్. ఈసిఈ విద్యార్థులు పరిశ్రమల సందర్శనలో భాగంగా ఎన్ఆర్ఎస్సి ట్రైనింగ్ ఎడ్యుకేషన్ & ఔట్రీచ్ గ్రూప్, హైదరాబాద్ సందర్శించటం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి నాగమల్లేశ్వరరావు బుధవారం తెలిపారు. ఈ పారిశ్రామిక సందర్శనలో విద్యార్థిని విద్యార్థులకు ఎన్ఆర్ఎస్సి ట్రైనింగ్ ఎడ్యుకేషన్ & ఔట్రీచ్ గ్రూప్ గురించి మరియు విక్రమ్ సారాభాయి సేవలు గురించి ఎన్ఆర్ఎస్సి ట్రైనర్ ప్రసాద్ క్లుప్తంగా విశదీకరించారు. ఇందులో భాగంగా చంద్రయాన్-1, చంద్రయాన్-2, రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్ వాటి పనితీరు మొదలగు అంశాల గురించి ట్రైనర్ ప్రసాద్ క్లుప్తంగా విశదీకరించారు. విద్యార్థులకు ఈ సందర్శనం వారి ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించుటకు దోహదపడుతుందని కళాశాల సెక్రటరీ షేక్ కరీం మొహిద్దీన్ తెలియచేశారు. ఈశ్వర్ కళాశాల విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా జాతీయ పరిశోధన సంస్థలలో శిక్షణకు, సందర్శనకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. రాబోవు రోజులలో ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయటానికి కళాశాల యాజమాన్యం, సిబ్బంది సిద్ధంగా ఉన్నారని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ తెలియచేశారు. విద్యార్థులతోపాటు కళాశాల ఈసిఈ అధ్యాపక సిబ్బంది శ్రీ. షేక్ మునవర్ అలీ, శ్రీమతి ఎన్ హైమవతి గార్లు ఈ సందర్భనలో పాల్గొన్నారని ఈసిఈ విభాగాధిపతి డా౹౹ షేక్ బషీర్ తెలియజేశారు.

# ఇనుమెళ్ళ, భద్రపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది



**ఈపూరు మేజర్ న్యూస్ :** మండలంలోని ఇనిమెళ్ళ,భద్రపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఆర్ రామారావు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ సిబ్బందితో కలిసి పంట పొలాలను పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటు వంటి పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా పంటలపై వచ్చి తెగులకు, వాటి నివారణ కొరకు, పొలంలో పంట దిగుబడులు పెంచుకునేందుకు అధికారులు రైతులకు తగు సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీని రైతులందరూ సద్వినియోగం చేసుకోవా లన్నారు. అలాగేపంట పొలాలలో ప్రధానంగా ఆకు చుట్టు పురుగు, అగ్గి తెగులు పొలాలకు సంక్రమించిందని దీని నివారణకు ట్రైసైక్లోజోల్ పిచికారి చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఇనిమెళ్ళ గ్రామ సర్పంచ్, అగ్రికల్చరల్ అసిస్టెంట్ ఏలియా, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతు సర్టిఫికేషన్ చేయించుకోవాలి

## ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి వెల్లడి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** జిల్లాలోని స్థానిక కార్యాలయంలో పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. అమల కుమారి అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ కే.అమల కుమారి మాట్లాడుతూ ఎటువంటి రసాయనాలు వాడకుండా ప్రకృతి వ్యవసాయ విధానంలో రైతులను మార్చే దిశగా సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.జిల్లా లోని వరి పంట వేసే కంపాక్ట్ బ్లాకులోని ప్రతి రైతు గట్లను 5 అడుగుల వెడల్పుతో చేసి గట్లపై జామ, బొప్పాయి, అరటి వంటి పండ్ల జాతి, తీగజాతి, ఆకుకూరలు, కూరగాయలు మరియు దుంప జాతి వేయడం వలన రైతులకు ప్రధాన పంటపై ఖర్చు మొత్తము ఈ గట్ల పైన వేసిన మొక్కల ద్వారా ఆదాయం లభిస్తుందని తెలియజేయడం జరిగింది. మిరప పంటలో అంతర పంటలుగా ప్రతి రెండు మిరప మొక్కలు తర్వాత ఉల్లి, బంతి, ముల్లంగి, కొత్తిమీర వేయవలెను దీని ద్వారా మిరప పంటలో చీడపీడల నివారణ జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ప్రతి సిబ్బంది మరియు 5గురు రైతులు తో తప్పనిసరిగా 20 సెంట్లు నిరంతరం ఆదాయం ఇచ్చే మోడల్( ఏటీఎం)లో మొత్తం 27 రకాల పంటలు కూరగాయలు, ఆకుకూరలు, దుంప జాతి, తీగజాతి, నూనె జాతి, పూల రకాలు వివిధ రకాల పంటలను ఒకే పొలంలో వేసి నిరంతరం 365 రోజులు కూడా ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించడం వలన రైతులకు ఈ మోడల్లో నిరంతరం ఆదాయాన్ని ఇస్తుందని తెలిపారు. అనంతరం స్టేట్ రిసోర్స్ పర్సన్ మాధవి ప్రకృతి వ్యవసాయ పంటలకు మరియు రసాయన వ్యవసాయ పంటలకు వ్యత్యాసం కొరకు పంట కోత ప్రయోగాల పై (వరి, పత్తి, మిర్చి, కంది, శనగ మొదలగు..) సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. జిల్లాలో ఈ సంవత్సరం 32113 రైతులు 39113 ఎకరాలలో ప్రకృతి వ్యవసాయ విధానాలు పలు పంటల్లో సాగు చేయడం జరుగుతుంది. ఈ రైతులందరికి ఈ సంవత్సరం( పి జి స్) ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సర్టిఫికెట్ ఇవ్వడం వలన రైతులు తాము పండించిన పంటలను నేరుగా మార్కెట్లో విక్రయించుకోవచ్చని తెలియజేయడం జరిగింది. జిల్లా అడిషనల్ డీపీఎం ప్రేమ్ రాజు మాట్లాడుతూ ప్రతి యూనిట్ పరిధిలో ప్రకృతి వనరుల కేంద్రం ను ఏర్పాటు చేయాలని దీనివలన రైతులకు కావలసిన ఘనజీవామృతం, కషాయాలు అన్ని అందుబాటులోకి తీసుకురావాలని సిబ్బందికి తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏలు, ఎం.టి లు మరియు జిల్లా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# జోరుగా ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమం..

## ఓటు నమోదు కేంద్రాలలో పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పట్టాణంలోని 18వ వార్డు మరియు 24వ వార్డులలో ఎమ్మెల్సీ ఓట్లు నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నరసరావుపేట పట్టణంలో ఎమ్మెల్యే అరవింద బాబు పర్యటించారు నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి వార్డుల్లో,గ్రామాల్లో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కేంద్రాలు ఏర్పాటు జరిగింది,ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ను ఓటరుగా నమోదు చేయించుకునే బాధ్యత ప్రతి ఎన్డీఏ కూటమి నాయకుడు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి రావెళ్ల పెద్ద నాగేశ్వరావు, వేల్పుల సింహాద్రి యాదవ్, కనుమూరి రమేష్, వాసిరెడ్డి రవీంద్ర, కనుమూరి లక్ష్మి, నారాయణ సింగ్, సంజీవరావు, బాషా, కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏ యన్ యూ బ్యాట్మింటన్ జట్టుకు కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం యూనివర్సిటీ అంతర్ కళాశాలాల పురుషుల బ్యాట్మిటన్ పోటీలకు నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఈ నెల 21వ తేదీన ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని డాక్టర్ యల్ బి ఇండోర్ స్టేడియంలో జరిగిన బ్యాట్మిటన్ పోటీలలో కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారని చెప్పారు. బ్యాట్మిటన్ పోటీలలో అతత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పృథ్వి సాయి, మణికంఠ, సూర్య కిరణ్ లు ఎంపికయ్యారని చెప్పారు. ఈ నెల 26 నుండి 29వ తేదీ వరకు తమిళనాడులోని యన్ ఆర్ యమ్ యూనివర్సిటీలో జరుగనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీలలో తమ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు పాల్గొంటారని వ్యాయమ అధ్యాపకులు ఈదర హరిబాబు చెప్పారు. ఈ సందర్బంగా యూనివర్సిటీ జట్టుకు ఏంపికయినా విద్యార్థులను ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లుతో పాటు అధ్యాపకులు అభినందిచారు.

# యమ్ఏయమ్ ఆశాలలో ప్రాంగణ ఏంపికలు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** స్థానిక యమ్ఏయమ్ మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో 2024-25 సంవత్సరానికి బెంగుళూరు చెందిన ప్రముఖ కంపెనీ అయినా అకాడమోర్ ఆధ్వర్యంలో బుధవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలిపారు. ముందుగా వ్రాత పరీక్ష ఆ తరువాత గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా 42 మంది విద్యార్థునులును ఎంపిక చేసినట్లు కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు తెలిపారు. ముందుగా ప్రాంగణ ఎంపికలు జరపటం వల్ల విద్యార్థునులు ఆత్మవిశ్వాసంతో మరిన్ని గొప్ప విజయాలు సాధిస్తారన్నారు. వీరికి మొదట 6 నెలలు శిక్షణ ఇస్తారని ,25000 స్టైఫండ్ ప్రతినెలా ఇస్తారని తరువాత వార్షిక వేతనం 4-6 లక్షల వరకు వుంటుంది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాదినేని రామారావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్లేసెమెంట్స్ ఆఫీసర్ జె. రవిశంకర్ మరియు విభాగాధిపతులు రాధికా, సితార, నవీన్లు ప్రాంగణ ఎంపికలో ఎంపీకయినా విద్యార్థునులును అభినందించారు.

# విద్యార్థులకు సినిమా చూపించిన పోలీసులు



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్ నందు శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు పోలీస్ స్టేషన్ నందు ఉండే వివిధ రికార్డ్స్, వీహెచ్ఎఫ్ సెట్, రిసెప్షన్, ఎస్ హెచ్ ఓ డ్యూటీస్ ,ఇతర అంశాల గురించి వివరించామని ఎస్ ఐ మందా సంధ్య తెలిపారు. అనంతరం విద్యార్థులకు "పోలీస్" సినిమాను పట్టణం లోని లక్ష్మి థియేటర్స్ లో ప్రదర్శించ్చారు. విద్యార్థులతో పాటు పోలీస్ సిబ్బంది ఈ సినిమాను వీక్షించారు.

## కారంపూడి విఆర్‌ఓగా కోట దేవదాస్



**కారంపూడి మేజర్ న్యూస్ :** కారంపూడి విఆర్ఓ గా కోట. దేవదాసు ను నియమిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు కోట. దేవదాసు విఆర్ఓ గా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు కారంపూడి విఆర్ఓ గా పనిచేసిన ఎం. కృష్ణప్రసాద్ దాచేపల్లి బదిలీ కాగా దాచేపల్లి విఆర్ఓ గా పనిచేస్తున్న దేవదాసు కారంపూడి బదిలీ పై వచ్చారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న ఏ డీ, ఏ ఓ




**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** మండలములోని కరాలపాడు మరియు చెన్నాయపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమము నిర్వహించడం జరిగింది. గ్రామ సభ నిర్వహించారు, ఈ గ్రామసభలో ముందుగా పిడుగురాళ్ల సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ కృష్ణదేవరాయలు మాట్లాడుతూ వ్యవసాయశాఖ వారు అందించే వివిధ రకాల పథకాలు మరియు సేవల గురించి, రైతు సేవా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉంచుట మరియు పంటలలో వచ్చు చీడపీడల గురించి వాటి నివారణ చర్యల గురించి రైతులకు తెలియజేశారు. గ్రామసభ అనంతరం, క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. వరి పొలాలలో ఆకు చుట్టు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంది కాబట్టి ఐదు శాతం వేప గింజల కషాయం లేదా అజాడిరెక్టిన్ 10000 పిపిఎం 200 మిల్లీ లీటర్ల/ఎకరానికి లేదా క్లోరిఫైరిఫాస్ 500 ఎంఎల్/ ఎకరానికి లేదా కార్టఆప్హైడ్రోక్లోరైడ్ 400గ్రాములు/ఎకరానికి పిచికారి చేసుకున్నట్లయితే ఆకు చుట్టు పురుగును కూడా నివారించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ శ్రీనివాసరెడ్డి కరాలపాడు ఏం.పీ.ఇ.ఓ పి. వెంకటగోపి, చెన్నయపాలెం విఏఏ షేక్ రేష్మా, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి : ఏవో



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో గాంధీనగర్, తిమ్మాపురం గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంను మండల వ్యవసాయ అధికారిణి సుగుణా బేగం షేక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంది, వరి, మిరప పంటలను క్షేత్ర సందర్శన చేసి, రైతులతో సమావేశం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ వరి పంటలో ఉల్లికోడు, పాముపొడ తెగులు ఉధృతి ఉన్నట్లు గమనించారు. ఉల్లికోడు వలన పిలక దశలో అంకురం ఉల్లికాడ వలె పొడుగాటి గొట్టంగా మారి బయటకు వస్తుందని, కంకి వెయ్యదు అని తెలిపారు. పిలక దశలో 5 శాతం ఉల్లిగొట్టాలు లేదా దుబ్బుకి 1 కోడు సోకిన పిలక ఉన్న తీవ్రత స్థాయిలో ఉన్నట్లే అని, ఉల్లికోడు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉల్లికోడు నివారణకు నాటిన 10 నుంచి 15 రోజులలోపు ఎకరానికి కార్బోఫ్యూరాన్ 3జి 10 కిలోల గుళికలు వాడాలని తెలిపారు. పొడ తెగులు ఆశించడం వలన ఆకులపై మచ్చలు పెద్దవై పాముపొడ మచ్చలుగా ఏర్పడి మొక్కలు పూర్తిగా ఎండిపోవడం జరుగుతుందని, ఈ తెగులు వెన్ను వరకు వ్యాపిస్తే రంగు మారిన లేదా తాలు గింజలు ఏర్పడి దిగుబడులు తగ్గుతాయి అని తెలిపారు. పాముపొడ తెగులు నివారణకు హెక్సాకొనజోల్ 2మి.లీ లేదా ప్రోపికొనజోల్ 1మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అనంతరం రైతులకు ఖరీఫ్ సీజన్ కి సంబంధించి ఈ-పంట నమోదు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ఏలీషా, వియస్ఏ సునీత కుమారి, పశువైద్య సహాయకులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే.. గ్రామసభలో 61అర్జీలు : తహశీల్దార్ లక్ష్మీప్రసాద్



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం నిర్వహించిన భూముల రీ సర్వే లో ఉన్న లోపాలను సవరించేందుకు కూటమి ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా ముప్పాళ్ళ మండలంలో లంకెలకూరపాడు గ్రామంలో జరిగిన సభలో రైతుల నుంచి రిసర్వేలో సమస్యల కు సంభందించిన 61 అర్జీలను అందించారని తహసిల్దార్ లక్ష్మీప్రసాద్ తెలిపారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సుధాకర్ ఇతర రెవెన్యూ సిబ్బంది గ్రామసభల్లో పాల్గొని అర్జీలు స్వీకరించి లోపాలపై రైతులకు వివరించారు. ప్రధానంగా ఈ అర్జీలలో పొలం విస్తీర్ణాలలో వ్యత్యాసాలు, పత్రాల్లో లోపాలు ఉన్నాయని రైతులు దరఖాస్తు చేశారు. కార్యక్రమంలో విఆర్ఓ సుమతి, స్థానిక సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మాచవరం పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్



**మాచవరం మేజర్ న్యూస్ :** పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మాచవరం పోలీస్ స్టేషన్ లో ఓపెన్ పోలీసుల (విధినిర్వహణలో శాంతి భద్రతల పరిరక్షణ కొరకు ఉపయోగించే సాధనాల ప్రదర్శన) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మాచవరం ఎస్సై సతీష్ అన్నారు. మాచవరం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల స్మస్మరణ దినం సందర్భంగా రోజుకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, జీకే కాలేజీ విద్యార్థులచే , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాచవరం విద్యార్థిని విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. మాచవరం బస్టాండ్ సెంటర్ మానవహారం గా ఏర్పడి, అమరవీరుల పోలీసుల గురించి, జవాన్ గురించి, ఎస్ ఎస్ సతీష్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి పద్ధతుల పరిరక్షణ, నేర నియంత్రణ మరియు నేర దర్యాప్తులో ఉపయోగించి ఆయుధాలు సాంకేతిక పరికరాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించిందుకే ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు గురువులు చెప్పిన మాటలు విని చక్కగా చదువుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు అంకమ్మరావు , పోలీసులు రాజశేఖర్ రెడ్డి దేవిద్రాజు నారాయణ పాండురంగారావు వెంకటేశ్వర రెడ్డి ,కృష్ణవేణి, జీకే కాలేజ్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీల్లో ఆసక్తికర విషయాలు



**ఈపూరు మేజర్ న్యూస్ :** మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలలో ఆసక్తికర విషయాలు వెలుగు చూశాయి. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి పనులపై బొగ్గరం, ఊడిచర్ల, వనికుంట, చిట్టాపురం, కొండాయపాలెం, గోపువారిపాలెం, ఉప్పరపాలెం, ఇన్నిమెళ్ళ గ్రామాలలో సామాజిక తనిఖీల గ్రామ సభలు జరిగాయి.ఈ గ్రామసభలలో డీఆర్పీలు తనిఖీలకు సంబంధించిన వివరాలను చదివి వినిపించారు. బొగ్గరం గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో భాగంగా సాగుచేసిన మొక్కలు కనిపించలేదన్నారు. కొండాయపాలెం గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ మచ్చర్లు వేసుకుని డబ్బులు తీసుకున్నట్లు గుర్తించామన్నారు. వనికుంట, ఊడిజర్ల గ్రామాల్లో చనిపోయిన వారు పనిచేసినట్లు మచ్చర్లు వేసి డబ్బులు తీసుకున్నట్లు తనిఖీలలో గుర్తించినట్లు తెలిపారు.గ్రామ సభలకు ఎస్ఆర్పి జె ఎస్ రాజు, డిఆర్పిలు ఎస్ శరత్ కుమార్,ఎస్ కిషోర్ కుమార్, ఎం శివయ్య, జి ప్రసాదరావు, ఎం.గంగాధర రావు, బి మహేష్, సిహెచ్ ఆదినారాయణ, బి డేవిడ్ రాజు, పంచాయతీ సెక్రెటరిలు పాల్గొన్నారు.

## యువకులను చైతన్యం చేయండి



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** ఎం ఎల్ సి ఎన్నికలకు దృష్ట్యా బి ఎల్ ఓ లకు సత్తెనపల్లి మున్సిపల్ కమీషనర్ కొలిమి షమ్మి అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో కమీషనర్ మాట్లాడుతూ 2021 సంవత్సరం నాటికీ డిగ్రీ పూర్తి చేసిన అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఎంఎల్‌సి ఎన్నికలకు ఓటు దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలియచేసారు. ఓటు దరఖాస్తు చేసుకునేలా యువకులను చైతన్యం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**ముప్పాళ్లలో..**

ముప్పాళ్ల మండల పరిధిలో ఇప్పటివరకు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 230 నూతన ఓటు దరఖాస్తులు అందాయని తహసిల్దార్ లక్ష్మీప్రసాద్ బుధవారం వివరించారు.

# కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన వైద్య మిత్రలు





**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా వైద్య మిత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబును బుధవారం వైద్య మిత్రలు కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్ బాబుకు రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు సమ్మె వినతి పత్రాన్ని అందజేశారు. గత17 సంవత్సరాలుగా వైద్యమిత్రాలుగా పనిచేస్తున్నప్పటికీ ఇప్పటికీ కనీస వేతనం లేదని, మరియు ఉద్యోగ భద్రత లేదని, ఒక క్యాడెర్ అంటూ లేదని, కనీస వేతనం లేదని, ప్రస్తుతం మాకు ఇస్తున్నటువంటి జీతం 15వేల రూపాయలు మాత్రమే నని, మాకు ఎటువంటి సంక్షేమ పథకాలు కూడా లభించడం లేదని, ఎన్నిసార్లు ప్రభుత్వ అధికారులను, రాజకీయ నాయకులను కలిసినను మా సమస్యలు పరిష్కారం కాలేదని తెలియజేశారు. మా సమస్యలు పరిష్కారం కానీ పక్షంలో 29వ తారీఖు నుంచి సమ్మెలోకి వెళుతున్నట్లు జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. మా 17 సంవత్సరాల కాలాన్ని పరిగణలోకి తీసుకొని వైద్యమిత్రాలను కాంట్రాక్టు విధానంలోకి మార్చి ,కనీస వేతనం అమలు చేయాలని వారు కలెక్టర్ ను కోరారు. దీనిపైన కలెక్టర్ స్పందిస్తూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని వారికి హామీ ఇచ్చారు. తదుపరి పల్నాడు జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవ సమన్వయకర్త ను కూడా కలిసి సమ్మె వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వైద్య మిత్ర అసోసియేషన్ అధ్యక్షులు సాయిబాబు రాజు, ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కె. అప్పారావు, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్, జిల్లా సెక్రెటరీ శివ నాగేశ్వరరావు, సహకార్యదర్శి సింగంశెట్టి వెంకటేశ్వర్లు, ట్రెజరీ అశోక్, శ్రీనివాసరావు, బాజి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

**రెంటచింతల మేజర్ న్యూస్ :** రైతులకు రసాయన ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు విక్రయించినా, కాలం చెల్లిన మందులు అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని మాచర్ల డివిజన్ ఏడీఏ జగదీశ్వర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం స్థానిక ఏవో బ్రహ్మారెడ్డి తో కలిసి ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో మందులు, ఎరువులు ఎంతెంత ఏయే కంపెనీలతో కొన్నారన్నది ఆయన పరిశీలించారు. నిషేధిత పురుగుమందులు ఎవరూ విక్రయించరాదని, అలా ఎవరైనా విక్రయించిట్లు రుజువైతే బాధ్యులపై కేసు నమోదు చేస్తామని ఏడీఏ



హెచ్చరించారు. డీలర్లు నిబంధనలను తప్పక పాటించాలన్నారు. రైతులు ఎరువులు, విత్తనాలను కొన్న వెంటనే రశీదులను పొందాలని, స్టాక్ వివరాలను రికార్డులతో పాటుగా ధరల వివరాలను రికార్డులలో పొందుపరచాలని, సూచిక బోర్డుపై ధరల వివరాలను ఏర్పాటు చేయాలన్నారు. మండలంలో రైతుల కోసం 120 టన్నుల యూరియా, 50 టన్నుల డీపీఏ, 80 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచామన్నారు. ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా రైతులకు కావలసిన ఎరువులను ప్రభుత్వ నిర్ణీత ధరకే డీలర్లు, రైతు సేవా కేంద్రాలు, సొసైటీలు అందజేయాలన్నారు.

# సీఎంగా ఉన్నప్పుడు జగన్ పరామర్శలకు వెళ్లారా?

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎప్పుడైనా జగన్ పరామర్శలకు వెళ్లారా అని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్ పక్కనే జరిగిన అత్యాచారంపై కనీసం నోరు మెదపలేదన్నారు. జగన్ గుంటూరు పర్యటనపై స్పందించిన రాజేంద్రప్రసాద్ ఈ వ్యాఖ్యలు చేశారు. “అధికారంలోకి వచ్చాక మీ బాబాయి హత్య గురించి నోరు విప్పలేదు. నేరపూరిత ఆలోచనలతో జగన్ ఐదేళ్ల పాటు పరిపాలన చేశారు. దళితులు, మైనార్టీలు, బీసీలు హత్యకు గురైనప్పుడు ఎప్పుడైనా జగన్ పరామర్శించారా..? పరామర్శల పేరుతో రాజకీయంగా మాపై బురద జల్లుతున్నారు. వరద బాధితులకు ఆయన ప్రకటించిన రూ.కోటి సాయం




ఎక్కడ ఇచ్చారు. మరి ఇప్పుడు ప్రకటించిన రూ. 10 లక్షల సాయం జగన్ ఇస్తారా..?సహానపై దాడి చేసిన నవీన్ తల్లి తమ కుటుంబం వైకాపాలోనే ఉన్నట్లు చెప్పారు. కానీ జగన్ మాత్రం నిందితుడు తెదేపా వ్యక్తి అని అసత్యా ప్రచారం చేశారు. అరాచకాలు, మహిళలపై దాడులకు పాల్పడిన

**జగన్‌పై ధ్వజమెత్తిన మాజీ మంత్రి ఆలపాటి**

జగన్.. శవ రాజకీయాలు మానుకోండి

నాలుగు నెలలకే కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే గల్లా మాధవి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం మహిళలు, ఆడపిల్లల భద్రత విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. “హెూంమంత్రి నేరుగా వెళ్లి బాధితులను పరామర్శించి పరిహారం అందిస్తున్నారు. ప్రభుత్వంపై బురద చల్లడం కోసమే మీతో పాటు మీ పార్టీ నేతలు పని చేస్తున్నారు. 11మంది ఎమ్మెల్యేలు గెలిచిన చోట ఏం చేస్తున్నారో చెప్పాలి. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి ఇలా శవాల చుట్టూ రాజకీయం చేయటం హాస్యాస్పదం. ఇదే కొనసాగిస్తే ఊరుకునేది లేదు” అని హెచ్చరించారు.

# భద్రతా సేవలను పటిష్టవంతంగా అమలు చేస్తున్నాం

**ఉమ్మడి గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు చెందిన 84 సంస్థలకు ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం భద్రతా సేవలను సమర్థవంతంగా అందిస్తుందని రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. బుధవారం సాయంత్రం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం (ఏపిఎస్పీఎఫ్) 33వ ఆవిర్భావ దినోత్సవ రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్ 2024 ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ గంగాధర్, ఏపీఎస్పీఎఫ్ డీజీ సీ.ఎం.త్రివిక్రమ వర్మ, ఐజి రామిరెడ్డి, కమాండెంట్ శంకర్రావు తో కలిసి పాల్గొన్నారు. క్రీడాకారులు మార్చ్ పాస్ట్ ను పరిశీలించిన రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పోర్ట్స్ మీట్ ముగిసినట్లు ప్రకటించారు. ఏపిఎస్పీఎఫ్ 33 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ దేశం, రాష్ట్రం పట్ల వున్న బాధ్యతతో పోలీసు శాఖ ప్రజల ధన, మాన ప్రాణాలు రక్షించ



డంలో హెూమ్ గార్డ్ నుండి ఐపియస్ అధికారి వరకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. 24 గంటలు ఒత్తిడితో విధులు నిర్వహించే ఎస్పీఎఫ్ సిబ్బందికి పది సంవత్సరాల తర్వాత స్పోర్ట్స్ మీట్ నిర్వహించి మూడు రోజులు ఉల్లాసంగా ఆటలు ఆడేందుకు అవకాశం కల్పించిన అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపు తున్నామన్నారు. స్పోర్ట్స్ మీట్ నిర్వహణ వల్ల సిబ్బందిలో స్నేహబంధాలు మెరుగుపడతాయని, శారీరక, మానసిక దారుఢ్యం సాధ్యమవు తుంద న్నారు.పోలీస్ శాఖ వంటి యూనిఫామ్ డిపార్ట్మెంట్‌కు మంత్రిగా వుండటం నా పూర్వజన్మ సుకృతం అని, ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపు తున్నానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పోలీస్ శాఖ సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటుందన్నారు. పోలీసు శాఖలో గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న అన్ని కేడర్‌లో పదోన్నతులు కల్పిస్తున్నామని, అన్ని విభాగాలకు వాహనాల కోసం రూ.280 కోట్లు ఇప్పటికే కేటాయించడం జరిగిందని, వాహనాలకు 2004 నుండి అందిస్తున్న వంద లీటర్ల పెట్రోల్ ను 300 లీటర్లకు పెంచడం జరిగిందన్నారు. ఏపిఎస్పీఎఫ్ విభాగంలో 1998 బ్యాచ్ కానిస్టేబుళ్ల ప్రమోషన్ లపై త్వరలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని, ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటా మన్నారు. స్పోర్ట్స్ మీట్ లో వివిధ క్రీడలలో విజేతలకు రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ గంగాధర్, ఏపీఎస్పీఎఫ్ డీజీ సీ.ఎం. త్రివిక్రమ వర్మ, ఐజి రామిరెడ్డి, కమాండెంట్ శంకర్రావు ట్రోఫీలు, మెమెంటోలు, నగదు బహుమతులు అందించారు. సభలో రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ను నరసరావుపేట శాసన సభ్యులు సీహెచ్.అరవింద బాబు తో కలసి కోటప్పకొండలోని శ్రీ త్రికోటేశ్వర స్వామి దేవస్థానం వేద పండితులు ఆశీర్వచనాలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్లు, అధికారులు, సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పలుదేవర్లపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** ముప్పాళ్ళ మండల పరిధిలోని నార్నేపాడు మరియు పలుదేవర్లపాడు గ్రామలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యసాయఅధికారి ఎం అరుణ మాట్లాడుతూ అధిక వర్షాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ప్రత్తి లో గులాబీ రంగు పురుగు నివారణ గురించి వివరించారు. అధిక వర్షాల సమయంలో 13.0.45, పొటాషియం నైట్రేట్ వర్షం తర్వాత వాడాలని తెలియచేసారు. లింగాకర్షణ బుట్టలు వాడటం వలన గులాబీ రంగు పురుగు ఉధృతి తగ్గించవచ్చు, ఈ పద్ధతిని రెండు రకాలుగా మాస్ ట్రాపింగ్, పురుగు ఉధృతి గమనించడం కోసం రెండు విధాలుగా వాడొచ్చని తెలియచేసారు. న్యాట్ మేట్ జల్ వాడటం వల్ల గులాబీ రంగు పురుగును నివారించుకోవచ్చు అని వివరి%శీ%చారు.నేల లో సేంద్రియ కర్బణం పెంచుకోవడం వల్ల గ్లోబల్ వార్మింగ్ వల్ల వచ్చే ఎఫెక్ట్ ను తగ్గించుకోవచ్చు అని తెలిపారు. అజోస్పైరిల్లమ్, పొటాష్ రిలిజింగ్ బ్యాక్టీరియా వాడటం వలన 40% ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు కె ప్రియాంక, పి శ్రీనివాసరావు , ఆయా గ్రామ రైతులు, నాయకులు పాల్గొన్నారు.



## పేకాట శిబిరంపై ఐనవోలు పోలీసులు దాడులు

**-తొమ్మిది మంది అరెస్టు 1,31,300 /- నగదు స్వాధీనం**



**నూజండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని పువ్వాడ పంచాయ తీలోని కొత్త కొత్తపాలెంలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో బుధ వారం తెల్లవారు జామున పోలీసులు దాడులు నిర్వహించి 9 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి సుమారు 1,31,300 /- నగదు, 3 ద్విచక్ర వాహనాలు, 6 ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఐనఓలు ఎస్ఐ బీవీ.కృష్ణారావు తెలిపారు.

## సచివాలయాల కమిషనర్ తనిఖీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సచివాలయా లపై పర్యవేక్షణ చెయ్యాలని ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు సూచన మేరకు మునిసిపల్ కమీషనర్ సుబాష్ చంద్రబోస్ టసచివా లయం పనితీరును పర్యవేక్షించడానికి, పరిపాలనా ప్రమాణా లకు అనుగుణంగా సచివాలయాలు ఉండేలా తనిఖీ నిర్వహిం చారు. ఫైనాన్షియల్, అడ్మినిస్ట్రేటివ్, పబ్లిక్ సర్వీస్ రికార్డులతో సహా వివిధ రిజిస్టర్లను తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, ఉత్పాదకత, సేవా బట్వాడా అవస్థాపన అంశాలను కార్యాలయ పరిస్థితులను పౌర సేవలు ,పబ్లిక్ ఫిర్యాదుల పరిష్కార విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఖచ్చితమైన రికార్డులను నిర్వహించాలని సమర్థవంతమైన ఫైల్ ట్రాకింగ్ సిస్టమ్లను అమలు చేయాలని, పౌర సేవా సమయపాలన కార్యాలయ పని వేళలను పాటించాలని సూచించారు. పౌరులతో స్నేహపూర్వక విధానాలు పెంపొందించుకోవాలని, ప్రభుత్వం నిర్దేశించే అన్ని ప్రమాణాలలో వినుకొండ మున్సిపాలిటీ ముందుండాలని ఆదేశించారు. కమిషనర్ పనితీరును పలువురు అభినందిస్తున్నారు.

## కొత్తపాలెం, తురకపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం : ఏవో రామమ్మ



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం తురకపాలెం కొత్తపాలెం గ్రామాల్లో బుధవారం రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రామమ్మ మాట్లాడుతూ కంది పంటలో వచ్చే తెగుల నివారణకు రైతుల సకాలంలో మందులు పిచికారి చేసుకోవాలని ఆమె అన్నారు అనంతరం ఈ రెండు గ్రామాల్లోని పత్తి మిరప కంది పంటలను పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు అందజేశారు ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ సహాయకులు అన్వర్ భాష ,కృష్ణవేణి ,గ్రామ నాయకులు సర్పంచ్ యామని బ్రహ్మయ్య రామారావు, ఆకు రాజు పల్లి ఎం.పి.టీ.సీ.షేక్ చిన్న సైద,మాజీ సర్పంచి మాబూ వలి ,మండల తెలుగు యువత షేక్ అస్సాన్ వలి రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకయ్య నాయుడు మనవడి నిశ్చితార్థం

**కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** స్థానిక మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు వద్ద వున్న శ్రీ కన్వెన్షన్ హాల్ లో మాజీ భారత ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మనవడు విష్ణు – సాయి సాత్విక నిశ్చితార్థ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరై వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి పాల్గొన్నారు. తొలుత శ్రీ కన్వెన్షన్ వద్ద హెలిప్యాడ్‌కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ పుష్ప గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జీయంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు, ఆర్ డి ఓ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన కత్తెర దంపతులు

**పలు సమస్యలపై వినతి**

**సానుకూలంగా స్పందించిన సీఎం చంద్ర బాబు**



**గుంటూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఉమ్మడి గుం టూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెరహెని క్రిస్టినా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ సీఎం కార్యాలయంలో కలిశారు ఈ సందర్భంగా పలు విషయాలను ఆయనతో చర్చించారు అందుకు సీఎం సానుకూలంగా స్పందించి జిల్లా పరిషత్తుకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు జిల్లా పరిషత్ భవనం శిథిలావస్థకు చేరిందని దాని నిర్మాణానికి నిధులు కేటాయించాలని విన్నవించారు అదేవిధంగా ఉమ్మడి గుంటూరు జిల్లాకు ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను కూడా విడుదల చేయాలని కోరారు అదేవిధంగా జడ్పీ చైర్మన్ కు ప్రభుత్వం తరపు నుండి వాహనాన్ని కేటాయించేందుకు సీఎం ఆదేశాలు జారీ చేశారు సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి పని విషయాలు చర్చించగా సానుకూలంగా స్పందించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని కత్తెర దంపతులు పేర్కొన్నారు తాము చెప్పిన అన్ని విషయాలను ఎంత ఓపిగ్గా విన్న ఆయన పరిష్కరిస్తానని తెలియజేశారని కత్తెర దంపతులు వివరించారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు

## పేరేచర్ల జంక్షన్ లో ఆకట్టుకుంటున్న ముప్పై అడుగుల రతన్ టాటా ఫ్లెక్సీ




**మేడి కొండూరు మేజర్ న్యూస్** "స్వంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి సాయపడవోయ్... " (గురజాడ వారి మాట)...పోయాక మనుషుల మదిలో నిలిచిపోయేవారిని మహనీయులు కారణజన్ములంటారు... వ్యాపారం అంటే లాభాపేక్ష తో కూడుకున్నది కాని దేశ చరిత్రలో ఇంతటి మన్నలను దేశ ప్రజల ప్రేమాభిమానాలు చూరగొన్న వ్యాపార దిగ్గజం భారత ('రత్న' )రతన్ టాటా ఒక్కరేనేమో ...ఇటీవల మృతి చెందిన భారత వ్యాపార దిగ్గజం రతన్ టాటా కు దేశమంతా నిండు హృదయంతో నివాళులు అర్పించిన విషయం తెలిసిందే ఆయన దాతృత్వం దానగుణం దేశభక్తి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నాయనడంలో ఎలాంటి సందేహమూ లేదు మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం రతన్ టాటా పై అభిమానం కురిపిస్తూ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేస్తుండడం గమనార్హం.

గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం మేడికొండూరు మండలం పేరేచర్ల జంక్షన్ గుంటూరు ఫ్లైఓవర్ ప్రక్కగా కొందరు ఔత్సాహికులు ఏర్పాటు చేసిన సుమారు ముప్పై అడుగుల ఎత్తు గల ఫ్లెక్సీ వాహనదారులను స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది...

## మునిసిపల్ హైస్కూల్ నందు కళాజాతర కార్యక్రమం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** Climate smart schools లో భాగంగా ఐటీసీ MSK ఫినిష్ సొసైటీ వారు NGO కాలనీ వేణుగోపాల్ నగర్ లోని గవర్నమెంట్ మునిసిపల్ హై స్కూల్ నందు కళాజాతర కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమం లో పిల్లలు లకు హ్యాండ్ వాష్ గురించి, బాత్రూం లు వాడుట గురించి, స్కూల్ పరిశుభ్రత గురించి మరియు ఆడపిల్ల లకు నెల సరి సమయం లో తీసుకోవలసిన జాగ్రత్త లు గురించి, జానపద పాటలతో, ఉత్సాహ వంతమైన మాటలు పాటలు ద్వారా తెలియపరచటం జరుగుతుంది ఈ కార్యక్రమం లో ఫినిష్ ఐటీసీ msk టీమ్, స్కూల్ HM హైమారావు స్కూల్ టీచర్స్ పాలొన్నరు.

# యువజన ఉత్సవాలకు వర్సిటీ ముస్తాబు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల యువజన ఉత్సవాలు ఈనెల 24, 25, 26 తేదీలలో జరగనున్నాయి. ఈ మేరకు వర్సిటీ అధికారులు ఏర్పాట్లు చేశారు. యువజన ఉత్సవాల నిర్వహణ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య జీ. సింహాచలం యువజన ఉత్సవాల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన ఉత్సవాలకు వర్సిటీ ముస్తాబు అయిందని పేర్కొన్నారు. మొత్తం 30 ఈవెంట్లలో విద్యార్థులు తమ కళా ప్రదర్శనను ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. యువజన ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా వీసి గంగాధరరావు, సీనియర్ రంగస్థలం నటుడు, పారిశ్రామికవేత్త డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొననున్నారని తెలిపారు. ప్రత్యేక అతిథులుగా రెక్టార్ ఆచార్య కె రత్న షీలా మణి, గౌరవ అతిథులుగా ఓ ఎస్ డి రవికుమార్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రమీలరాణి తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు. యువజన ఉత్సవాల కోఆర్డినేటర్ ఆచార్య ఎస్ మురళీమోహన్ మాట్లాడుతూ యువజన ఉత్సవాలకు వచ్చే విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేశామన్నారు. వర్సిటీలోని వికాస భవన్, విద్యార్థి కేంద్రం, హిస్టరీ విభాగంలోని సెమినార్ హాల్, ఓపెన్ థియేటర్, బాలమోహన్ దాస్ సెమినార్ హాల్లలో పోటీలు నిర్వహిస్తామన్నారు. యువజన ఉత్సవాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ యువజన ఉత్సవాలకు ఎంపిక చేస్తామని మురళీమోహన్ పేర్కొన్నారు. యువజన ఉత్సవాలు లో వర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలల విద్యార్థులు భాగస్వాములై తమ ప్రదర్శనలను ప్రదర్శించనున్నారు.

**మొదటి రోజు...** మ్యూజిక్ విభాగంలో క్లాసికల్ ఇన్స్ట్రుమెంటల్ సోలో, ఫోక్ ఆర్కెస్ట్రా , వెస్ట్రన్ లోకల్ సోలో, గ్రూప్ సాంగ్ పోటీలు, మిమిక్రీ, మైమ్, ఫైన్ ఆర్ట్స్ విభాగంలో స్పాట్ పెయింటింగ్, పోస్టర్ మేకింగ్, క్లాసికల్ డాన్స్ క్విజ్ పోటీలను నిర్వహించనున్నారు. 25న మ్యూజిక్ విభాగంలో క్లాసికల్ వోకల్ సోలో (హిందుస్తానీ, కర్ణాటక), లైట్ ఓకల్ సోలో, గ్రూప్ సాంగ్స్, డిబేట్, క్విజ్ పోటీలు, ఫైనాన్స్ విభాగంలో కొల్లేజ్, క్లే మోడలింగ్, ఇన్స్టాలేషన్, మెహందీ పోటీలను నిర్వహించనున్నారు. 26న ఫోక్ ట్రైబల్ డాన్స్ స్కిట్స్ ఎలక్యూషన్ రంగోలి కార్ట్ బోనింగ్, స్పాట్ ఫోటోగ్రఫీ వంటి పోటీలను నిర్వహించనున్నారు. విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా బిగ్ బాస్ ఫేమ్, హీరో సయ్యద్ సోహెల్ ర్యాన్, బిగ్ బాస్ ఫేమ్ శ్రీ సత్యలు పాల్గొంటారని మురళీ మోహన్ తెలిపారు.

## మరణాంతరం తన ఆస్తిని సేవా సంస్థలకు దానం ఇచ్చిన విశ్రాంత ఉద్యోగిని రాజ్యలక్ష్మి

### కేంద్ర జి.ఎస్.టి కమిషనర్ నరసింహారెడ్డి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** బ్యాంక్ లో దాచుకున్న 61 లక్షల నగదును తన మరణాంతరం సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థలకు దానం చేసిన విశ్రాంత జి.ఎస్.టి సూపరింటెండెంట్ శిష్టా రాజ్యలక్ష్మి చిరస్మరణీయురాలని సెంట్రల్ జి.ఎస్.టి కమిషనర్ సాధు నరసింహారెడ్డి అన్నారు. బుధవారం కన్నవారితోటలోని జి.ఎస్.టి భవన్ లో జి.ఎస్.టి కమిషనర్ నరసింహారెడ్డి చేతులమీదుగా వివిధ సేవా సంస్థలకు చెక్కులు అందచేసే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ..రాజ్యలక్ష్మి సంచలనాత్మక నిర్ణయం ఇతరులకు స్ఫూర్తి నిస్తుందన్నారు. ఆమె భౌతికంగా లేనప్పటికీ, తన దాతృత్వం ద్వారా సజీవులుగా మిగిలిపోతారన్నారు. గజిటెడ్ అధికారిగా సమర్థవంతమైన సేవలు అందించి, ఇప్పుడు మానవత్వం కలిగిన మనిషిగా ఆమె కీర్తి గడించారని కొనియాడారు. ప్రతి ఉద్యోగి పరోపకారాన్ని సామాజిక బాధ్యతగా భావించాలని ఈ సందర్భంగా కమిషనర్ స్పష్టం చేసారు. అనంతరం రాజ్యలక్ష్మి రాసిన వీలునామా ప్రకారం.. అమ్మ ఛారిటబుల్ ట్రస్టుకు 15 లక్షలు, షిరిడీ సాయి సేవా ట్రస్ట్ కు 10 లక్షలు, శిష్టారాజ్యలక్ష్మి పేరుతో ఏర్పాటు చేసుకున్న మెమోరియల్ ట్రస్ట్ కు 36 లక్షలు చెక్కుల రూపంలో రాజ్యలక్ష్మి తల్లి సావిత్రమ్మ సమక్షంలో, ఆయా సంస్థల ప్రతినిధులు అయ్యప్పరాజు, దేవరశెట్టి సురేష్, చిట్టే వెంకట్ లకు కమిషనర్ పంపిణీ చేసారు. కార్యక్రమంలో రాజ్యలక్ష్మి సోదరుడు రామకృష్ణ, ఐ.అర్.ఎస్ అధికారులు బి.లక్ష్మినారాయణ, వి.వేంకటేశ్వరరావు, మనోజ్ కుమార్, కమల్ సీనా, రవికుమార్, నాగరాజు సూపరింటెండెంట్లు సి.హెచ్. వెంకటేశ్వరరావు, గాదె శ్రీనివాసరెడ్డి, సి.హెచ్.ఈశ్వర్, యుగంధర్, మూర్తి పెన్షనర్ల సంఘం తరుపున వివేకానంద, పి.వి.సత్యనారాయణ, గుమ్మడి సీతారామయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన, అప్రమత్తతతోనే క్యాన్సర్ వ్యాధి నిర్మూలన

## గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వై కిరణ్ కుమార్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా వస్తున్న భౌగోళిక వాతావరణం మార్పులు, మనుషుల జీవనశైలి, తీసుకుంటున్న రసాయనక పంటల ఆహారం ద్వారా క్యాన్సర్ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా విజృంభిస్తున్నదని ప్రజలలో ఈ వ్యాధి పట్ల పూర్తిస్థాయి అవగాహన, జీవన శైలిలో మార్పు ద్వారానే అరికట్టగలమని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రజా ఆలోచన వేదిక ఆధ్వర్యంలో జిజిహెచ్ నాట్కో సమావేశ మందిరంలో క్యాన్సర్ రోగులకు అంకిత భావంతో సేవలందిస్తున్న జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్,నాట్కో హెచ్ ఓ డి, ప్రొఫెసర్ డాక్టర్ జి దుర్గాప్రసాద్, ప్రొఫెసర్ టీవీ శివరామకృష్ణ, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎం శ్రీనివాస్, డాక్టర్ ఏ జాహ్నవి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎన్ మురళి, డాక్టర్ టి వెంకట్ రెడ్డి, డాక్టర్ జ్యోతుల మురళీకృష్ణ, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆవుల విజయ కుమారిల అభినందన, సత్కార సభ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రోగులను కాపాడటంలో ప్రతిక్షణం అత్యంత విలువైనదని గోల్డెన్ అవర్ లో వైద్యం అందిస్తే ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చునన్నారు. క్యాన్సర్ రోగ పీడితులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సొంత బంధువుగా ఆదరించి పూర్తిస్థాయిలో నాట్కోలో అన్ని రకాల పరీక్షలు, శస్త్ర చికిత్సలు, మందులు, పేషెంట్ తో పాటు సహాయకులకు భోజన సదుపాయాలు కార్పొరేట్ ఆసుపత్రులకు భిన్నంగా సేవలందిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజులలో 100 నుండి 250 పడకల క్యాన్సర్ హాస్పిటల్ గా రూపుదిద్దుకోబోతున్న సందర్భంగా ప్రజలు నన్నపనేని వెంకన్న చౌదరిని తమ గుండెల్లో పెట్టుకుంటారని చెప్పారు. నేడు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య వృత్తి కత్తి మీద సాముల మారిందని వైద్యులు, సిబ్బందిపై దాడులు భయం కలిగిస్తున్నాయని ప్రజల్లో మార్పు రావాలని అందుకు ప్రజా ఆలోచన వేదిక ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని కోరారు. నాట్కో క్యాన్సర్ సెంటర్ విభాగాధిపతి డాక్టర్ జి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రజా ఆలోచన వేదిక వంటి స్వచ్ఛంద సంస్థల గుర్తింపు ద్వారా తనతో పాటు సహచర వైద్యులపై మరింత బాధ్యత పెరిగిందన్నారు నాట్కో కోఆర్డినేటర్ యడ్లపాటి అశోక్ కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ సెంటర్ ప్రారంభించిన నాలుగు సంవత్సరాలుగా వేలాదిమంది క్యాన్సర్ రోజులకు ఉచిత శస్త్ర చికిత్సలు అందించడంతో పాటు అన్ని రకాల వైద్య సేవలతో ప్రభుత్వ రంగంలోని లెవెల్ వన్ క్యాన్సర్ సెంటర్ గా గుర్తింపు పడటం హర్షదాయకమన్నారు. త్వరలో సుమారు 20 కోట్ల రూపాయలు వేయడంతో మరొక 150 పడకల అదనపు భవన నిర్మాణం నవంబర్ నెలలో ప్రారంభిస్తామని తెలియజేశారు. ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు మేడూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య సేవల మీద గౌరవం పెరిగేలా నాట్కో ఆసుపత్రిలో తన భార్య ఆషా కరుణ్ కు గత ఐదు నెలలుగా చేస్తున్న చికిత్సలకు కృతజ్ఞతగా పదిమందికి స్ఫూర్తి కలిగించాలని వైద్యులను, నర్సింగ్ సూపరింటెండెంట్ను సత్కరించడం సామాజిక బాధ్యతగా భావించినట్లు వివరించారు. ఈ సందర్భంగా సమాజ సేవకుడు వల్లూరు సదాశివరావు నాట్కో ఆసుపత్రికి 50 వేల రూపాయలు విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో సర్జికల్ ఆంకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రామారావు, డైటీషియన్ పీరూ సాహెబ్, జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె చంద్రశేఖర రావు, నర్సింగ్ సిబ్బంది, రోగుల సహాయకులు, వైద్యతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు